
18 సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 10 ఫిబ్రవరి 2025 పేజీలు : 11

# తెలంగాణలో బీజేపీకి బలమైన గాలి




## –బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి కీలక నేతల చేరిక

కీసర, మేజర్‌న్యూస్: తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మిగతా 3లో

# దూసకల్‌లో 'భూ' మాయ..!

- కనుమరుగైన భూదాన్ భూమి
- పట్టాగా రికార్డుల్లో మార్పు
- కోట్ల రూపాయల భూ పందేరం
- యధేచ్ఛగా క్రయ విక్రయాలు
- పేదల భూముల్లో బడాబాబుల తిష్ట



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): రియల్టర్ల ఎత్తులకు, అధికారుల చేతి వాటానికి పేదలకు చెందాల్సిన భూములు బడాబాబుల పాలవుతున్నాయి. పేదలు వ్యవసాయం చేసుకుని జీవనం సాగించాల్సిన భూములు కాస్తా రికార్డుల మార్పుతో పాటు రియల్టర్ల కబందాల్లోకి వెళ్లిపోతున్నాయి. ఆచార్య వినోభాబావే పిలుపుమేరకు భూదాన్ ఉద్యమంలో బాగంగా తమ భూములను పేద ల సంక్షేమం కోసం దానం ఇచ్చిన భూస్వాముల ఆశయాలు నెరవేరకుండా పోతున్నాయి. రియల్ వ్యాపారం జోరందుకోవడంతో భూముల ధరలు ఆకాశాన్నంటాయి. ఈ క్రమంలో భూదాన్ భూములను టార్గెట్ గా చేసుకున్న రియల్ వ్యాపారులు తమదైన శైలిలో రైతుల నుండి భూమిని తమ పేర్లపైకి మార్చుకుని దందా సాగిస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సంఘటనే ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో వెలుగుచూసింది. మిగతా 2లో

# పెద్దేముల్‌లో అగ్రి మాపక కేంద్రం కలేనా?

- 10 ఏళ్ల నుండి అన్నధాతలు ఎదురు చూపులు
- నోటి కొచ్చిన పంటలు బుగ్గిపాలు
- లబొ దిబో మంటున్న రైతులు
- నెర వేరని పాలకుల హమీలు



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 09): మండల కేంద్రంలో అగ్రీమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నధాతలు పదేళ్ల నుండి కోరుతున్నారు.జనవరి, ఫిబ్రవరి మాసం వచ్చిదంటే చెరుకు, కందితో పాటు ఇతర పంటల రైతులు భయందోళనకు గురవుతున్నారు.ప్రతి ఏటా మండలంలోని తట్టెపల్లి, బండమీదిపల్లి, జైరాంతండా , హన్మాపూర్, గిర్మాపూర్, గోట్లపల్లి, జనగాంతో పాటు పలు గ్రామాలల్లో పదుల సంఖ్యలో పంటలు అగ్నికి పాలవుతున్నాయి. గత నాలుగు సంవత్సరాల నుండి చెరుకు పంటలు విద్యుత్ షాట్ సర్కుట్‌కు గురై పంటలు కాలిపోతున్న ఎవరు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మిగతా 3లో

# చారిత్రాత్మక నిర్ణయాలతో తెలంగాణ దేశానికే ఆదర్శం

- ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన తీర్మానాలకు చట్టసభల్లో ఆమోదం పట్ల హర్షం
- కృతజ్ఞత ర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన రెండు తీర్మానాలకు ఒకే రోజు చట్టసభలో ఆమోదించుకోవడంతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ రాష్ట నాయకులు నీలం మధుముదిరాజ్‌లు అన్నారు. ఆదివారం నందిగామ మండలం కేంద్రంలో మండల అధ్యక్షుడు జంగా నర్సింహులు, మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణన అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదింపచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.వరంగల్ బీసీ డిక్లరేషన్ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిలు పాస్ చేయడమే కాకుండా బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మాజీ జడ్‌పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు జిల్లెల రామ్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీలు దేపల్లి కుమార్ గౌడ్ , చంద్రపాల్ రెడ్డీ, ఏ.ఎం.సి డైరెక్టర్ నర్సింహులు, సీనియర్ నాయకులు పసుపుల బుచ్చయ్య, వీరేందర్‌గౌడ్, కావలి కృష్ణ, పాండురంగా రెడ్డి, మంకాల శ్రీశైలం, నీరటి రవీందర్, నవాబ్‌పేట్ రవీందర్, ఆకుల జ్ఞానేశ్వర్, దేపల్లి మల్లేష్‌గౌడ్, రాజు ముదిరాజ్, శివగళ్ళ సుమన్, జాంగారి రాములు, గుండాల వేణుగోపాల్, కల్వకోల్ సుదర్శన్ గౌడ్, రాజలింగం, బొమ్మగల నర్సింహులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉమ్మంతల అంతయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి, గుండాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తత పేరుతో దగా చేసిన కేసీఆర్, కేటీఆర్

- సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు
- కోస్గిలో బీఆర్ఎస్ రైతు దీక్షను ప్రజలు బహిష్కరించాలి
- పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి





కొడంగల్, ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్): దత్తత పేరుతో కేసీఆర్, కేటీఆర్ దగా చేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్‌ను కేసీఆర్, కొడంగల్‌ను కేటీఆర్ దత్తత తీసుకొని చేసిందేమి లేదన్నారు. దత్తత పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధోగతి పాలు చేశారని మండిపడ్డారు. మిగతా 2లో

# దూసకల్‌లో 'భూ' మాయ..!








***మొదటిపేజీ తరువాయి...***

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దూసకల్ గ్రామ శివారులో గల సర్వే నెంబరు 189 నందు రాంరెడ్డి అనే భూస్వామికి 11-36 గుంటల పట్టా భూమి ఉండేది. అయితే భూమి లేని పేదలకోసం ఆచార్య వినోబాబావే ప్రకటించిన భూదాన్ ఉద్యమానికి ఆకర్షితులైన రాంరెడ్డి తన భూమిని భూదాన్ బోర్డుకు అప్పజెప్పాడు. భూధాన్ బోర్డు 189 సర్వేనెంబరులోని 11-36 గుంటల భూమిని 1964 మార్చి నెల 17 న గ్రామంలోని ఈడిగ రామయ్యతో పాటు మరో ఇద్దరు రైతులకు కేటాయించింది. అప్పటి నుండి రైతులు భూదాన్ ద్వారా సంక్రమించిన భూముల్లో వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తూవచ్చారు. కాల క్రమేనా ఆ భూములు వంశపారపర్యంగా వారి వారసుల పేర్లపైకి మారిపోయాయి. షాద్‌నగర్ ప్రాంతంలో రియల్ వ్యాపారం పుంజుకోవడంతో భూముల ధరలు కోట్లకు పడగలెత్తాయి. ఈ నేపథ్యంలోనే అప్పట్లో సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకున్న రియల్ వ్యాపారులు భూదాన్ భూములను దర్జాగా వారి పేరుపై రిజిష్టర్ చేసుకోవడంతో పాటు రెవెన్యూ రికార్డుల్లో తమ పేరుపై భూమిని బదలాయింపు చేసుకున్నారు.

★ నిషేదిత జాబితాలో ఉన్నా రిజిస్టర్ చేశారు....

ఫరూఖ్‌నగర్ మండలంలోని దూసక ల్ గ్రామంలో గల 189 సర్వే నెంబరు భూములు నిషేదిత జాబితాలో ఉన్నప్పటికి సబ్ రిజిస్టర్‌లు రిజిస్టర్ చేయడం విడ్డూరకరమైన విషయం. ఏకంగా ఐజిఆర్ఎస్ ఫోర్టల్‌లోనే నిషేదిత భూములుగా నమోదయిప్పటికి 2015 నుండి 2019 వరకు రిజిస్ట్రేషన్లు, ఏజిపిఏలు చేస్తూనే వచ్చారంటే పరిస్థితి ఎలా తయారయ్యిందో అర్ధం చేసుకోవచ్చు. ఓ రియల్ వెంచర్ యాజమాన్యం ఈ భూములపై కన్నేసి పథకం ప్రకారం వాటి ని రిజిస్టర్ చేసుకోవడమే కాకుండా భూమి చుట్టూ రేకులతో భారీ ప్రహరీని ఏర్పాటు చేశారు.

★ పట్టాగా రికార్డుల్లో మార్పు...

అధికారుల అండతో రిజిస్టర్ చేసుకున్న భూదాన్ భూములను రెవెన్యూ రికార్డుల్లో కాలక్రమేనా పట్టా భూములుగా నమోదు చేస్తూ వచ్చారు. అలా రికార్డులు మార్చి యదేచ్ఛగా క్రయ విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తంతంగం అంతా కింది స్థాయి రెవెన్యూ యంత్రాంగానికి తెలిసినప్పటికి నోరు మెదపకపోవడం వెనక ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు వెల్లడవుతున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ అధికారులు చేసిన పనులను ప్రస్తుత సిబ్బంది కప్పిపుచ్చుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

★ కోట్ల రూపాయల భూ పందేరం..

దూసకల్ గ్రామంలో అన్యాకాంతమైన భూదాన్ భూమి విలువ కోట్ల రూపాయల విలువ ఉంటుంది. ప్రధాన రహదారికి ఆనుకుని ఈ భూదాన్ భూమి ఉండటంతో రియల్‌వెంచర్ నిర్వాహకులు కావాలనే ఈ భూమిని కాజేశారనే విమర్శలున్నాయి. భహిరంగ మార్కెట్‌లో ఎకరానికి సుమారు రూ. 2 కోట్లకు పైగా భూమికి దర పలుకుతున్నట్లు తెలుస్తుంది. ఈ తరహాలో సుమారు 20 కోట్ల రూపాయల భూ పందే రానికి పాల్పడ్డ రియల్టర్లు సదరు భూమి చుట్టూ ఇటీవలే ఎవరూ రాకుండా రేకులతో భౌండరీ ఏర్పాటు చేశారు. అసలు ఈ భూముల క్రయ విక్రయాల వెనక జరిగింది ఏమిటి..? ఎవరెవరు పావులు కదిపి ఎలా మేనేజ్ చేశారు..? భూదాన్ బోర్డు ద్వారా భూమి పొందిన రైతుకు సదరు రియల్టర్లకు మద్య ఎందుకు విభేదాలు వచ్చాయి ? ఈ తతంగం మొత్తం నడిపింది ఎవరు ? భూదాన్ భూమిలో ఫాంహౌజ్ సంగ తేంటి ? అనే పలు ఆసక్తికరమైన అంశాలు మరో కథనంతో మీ ముందుకు.

# దత్తత పేరుతో దగా చేసిన కేసీఆర్, కేటీఆర్

***మొదటిపేజీ తరువాయి...*** కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో ఈ ప్రాంత అభివృద్ధికి రూ.6128 కోట్లు మంజూర్ చేసి అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే కొడంగల్ ప్రాంతంలో మెడికల్, వెటర్నీరి, నర్సింగ్, ఇంజనీరింగ్, జూనియర్ కళాశాలలను మంజూర్ చేయడం జరిగిందన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యం, తాగు, సాగు నీటికి ప్రాధాన్యత కల్పిస్తూ కోట్లాది నిధులు మంజూర్ చేయడం జరిగిందన్నారు. అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇటీవలే అభివృద్ధి పనుల కోసం లగచర్లలో అధికారులు చేపట్టిన భూ అభిప్రాయ సేకరణలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కుట్ర పూరితంగా వ్యవహరించి సురేశ్ అనే వ్యక్తితో ప్రజలను రెచ్చగొట్టి దాడులకు ఉసి గోల్పారని ఆరోపించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకావోద్దని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం విడతల వారీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ మాయ మాటలు, లేని పోని ఆరోపణలను ప్రజలు నమ్మరాదన్నారు. కోస్గిలో సోమవారం బీఆర్ఎస్ చేపట్టే రైతు దీక్షను ఈ ప్రాంత ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుప్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎన్.ప్రశాంత్, నర్సిములుగౌడ్, వెంకట్రావ్, రఘువర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, కాంగ్రెస్ నాయకులు సోమశేఖర్, శంకర్‌నాయక్, ఆసిఫ్‌ఖాన్, ఎస్ఎం.గౌసన్, నర్సిములునాయుడు, మల్లికార్జున్, శివరామ్ చౌహన్, మునీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం



యాచారం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9 ): యాచారం మండల పరిధిలోని కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ 60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఫెర్టిలైజర్ గోదాం ను ఆదివారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య,చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతు సంక్షేమం కోసం రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా రుణమాఫీ చేసిందని తెలిపారు. అనంతరం కొత్తపల్లి, తక్కల్లపల్లి గ్రామాల వెంకటేశ్వర స్వామి గుట్ట పై జరిగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. గోదాదేవి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని, మరకత లింగ మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఏడు వెంకటేశ్వర స్వామి గుట్టపై ఎంతో హట్టహాసంగా జాతర జరుగుతుందని, ప్రజలు భక్తిశ్రద్ధలతో జాతరలో పాల్గొంటారని, ఆలయ కమిటీ జాతర ఏర్పాట్లను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేస్తారని తెలిపారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో జాతరలో పాల్గొని, స్వామివారిని దర్శించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా స్వామివారిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూడేడ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నందివనపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రే శ్రీశైలం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెర్ర భాష, నంది వనపర్తి కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముచ్చర్ల యాదగిరి, మైనార్టీ అధ్యక్షుడు ఎండి సాజిత్, నంది వనపర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తెలుగమల్ల ప్రశాంత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల వెంకటరమణ, పంది సుధాకర్, బర్ల మల్లేష్, సామ వెంకటేష్, నూకం మహేందర్, మూలి విష్ణు, మూలి పవన్, కాళ్ల గోవర్ధన్, గుండ్రపల్లి వెంకటేష్, ముచర్ల సాయి కిరణ్, కంది కంటి ప్రశాంత్, పంది అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంపై నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-భారీగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తులు**

**-విద్యుత్, ధరణి పోర్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**-బీజేపీ యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 9): ప్రభుత్వం వ్యవసాయంపై నిర్లక్ష్యం చేస్తూ రైతులకు వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని బీజేపీ యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో విఫలమవడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందన్నారు. మండలంలో గత 18నెలలుగా 1044 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ల కోసం దరఖాస్తు చేసుకోగా 307 మాత్రమే మంజూరయ్యాయని, 737 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడం బాదాకరమన్నారు. ఒక మండలంలోనే పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయో ఊహించడం కష్టమన్నారు. రైతుల జీవితాలో ప్రభుత్వం తీవ్రమైన బాధ చూపిస్తుందన్నారు. వ్యవసాయంలోనే కాకుండా ఇతర రంగాల్లో కూడా పెండింగ్ పనులు, పనితీరు లోపాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఆరోగ్యం, విద్య, మౌలిక సధుపాయాలు, సామాజిక సంక్షేమ రంగాల్లో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుండా నిలిచిపోయిందన్నారు. రైతులు, విద్యార్థులు, కార్మికులు, ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధరణి పోర్టల్ విఫలం కావడంతో రైతులు భూయాజమానులకు తీవ్రంగా నష్టం కలిగిందన్నారు. రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఈపోర్టల్ భూరిజిస్ట్రేషన్, రెవెన్యూ నిర్వహణను సరళతరం చేస్తామని ప్రభుత్వం చెప్పిన అది చిత్తుగా విఫలమైందన్నారు. సాంకేతిక లోపాలు, పరిష్కారం కాని వివాదాలు రైతులు తమ భూములపై హక్కులు పొందాలేక అవస్థాలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లతో పాటు అన్ని రంగాల్లో ఉన్న పెండింగ్ పెనులను పూర్తి చేయాలని, ధరణి పోర్టల్ సంక్షోభానికి తగిన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడాలి

**- బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు**



గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సకల జనులు నష్టపోయారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకుల సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పోరేషన్ నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. గతఅసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు కట్టుబడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబకుల సర్వే తప్పుల తడకగా ఉందని, ఈ సర్వేను రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అంగీకరించడం లేదన్నారు.రీ సర్వే చేసి సరైన లెక్కలు తేల్చాలని అన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు బీజేఎంసీలో బీఆర్ఎస్ పార్టీ బీసీల పక్షాన సమావేశాలు పెట్టి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి వీ.రాముడు యాదవ్, చందర్రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్‌లో అగ్రీ మాపక కేంద్రం కలేనా?

**మొదటిపేజీ తరువాయి...** దీంతో రైతులు లక్షల్లో నష్టపోతున్నామని వాపోతున్నారు.గత ఐదు రోజుల క్రితం పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామంలో సుమారు 3ఎకరాల చెరుకు పంట విద్యుత్ షాట్ సర్క్యుట్‌తో కలిపోయింది.దీంతో సుమారు లక్ష 50వేల వరకు నష్టపోయినట్లు ఆ రైతు దెవ్యా నాయక్ తెలియచేశారు.ఏడాది పాటు చేసిన కష్టం నష్టపోతున్నామని అంటున్నారు.అగ్నిప్రమాదం జరిగి పంటలు ఆస్తులు నష్టం జరిగితే అత్యవసర సమయాల్లో ఫైర్ ఇంజన్ వచ్చె వరకు జరిగే నష్టం మొత్తం జరిగిపోతుందని అంటున్నారు. మండలంలోని బండమీదిపల్లి, తట్టెపల్లి ప్రాంతాలల్లో ఏధైన అగ్నిప్రమాదం జరిగితే తాండూరు నుండి సుమారు 24కిలో మీటర్లు, వికారాబాద్ నుండి సుమారు 30కిలో మీటర్ల దూరం నుండి ఫైర్ ఇంజన్ రావలసి వస్తుందని అందుకు మండల కేంద్రంలో అగ్రీమాపక కేంద్రంను ఏర్పాటు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందని రైతులు అంటున్నారు. జనవరి మాసం వచ్చిందంటే ఎక్కువగా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.మండల కేంద్రంలో లేదా, తట్టెపల్లి ప్రాతంలో ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తే నష్టాన్ని నివారించే వీలుంటుందని దరిగడ్డ ప్రాంత రైతులు కోరుతున్నారు.

పెద్దేముల్ మండలంలో 30 రెవెన్యూ గ్రామాలున్నాయి.ఇక్కడ వందకు వంద శాతం రైతులు వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారు.ముఖ్యంగా ఆ ప్రాతంలో రైతులు చెరుకు, కంది, వరి, పసుపు, మొక్క జోన్న,మినుము, పెసర పంటలు అధికంగా సాగుచేస్తారు.పంటలకు ఏలాంటి సంఘటనలు జరిగిన సుమారు 26 కిలో మీటర్ల దూరం నుండి ఫైర్ ఇంజన్ రావలసి ఉంటుంది.అంతల్లో పంటలు పూర్తిగ బుగ్గి పాలవుతుంటాయని తట్టెపల్లి, బండమీదిపల్లి, నాగులపల్లి, పాషాపూర్, అడ్కిచెర్లతో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు.అందుకు మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రంను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతులు సుమారు పదేళ్ల నుండి పాలకులకు, అధికారులకు విన్నవిస్తున్నారు.కాని ఏలాంటి లాభం లేదని అంటున్నారు.ప్రతి ఏటా చెరుకు, కంది పంటలు అగ్నికి పాలవుతున్న ప్రభుత్వం నుండి నేటి వరకు చిల్లి గవ్వ కూడ అందలేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు.ముఖ్యంగా పెద్దేముల్ మండలంలో అధజక గ్రామాలు కర్ణాటక రాష్ట్రం సరిహద్దులో ఉండటంతో ఏలాంటి ప్రమాదాలు జరిగిన సరైన సమయానికి అగ్రీమాపక షకటం రాక నష్టపోవలసి వస్తుందని పలు తండాలు రైతులు అంటున్నారు. ఇప్పటికైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి రైతుల పై దయదలచి పెద్దేముల్ మండల కేంద్రంలో అగ్రీమాపక కేంద్రంను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.


B.JANARDHAN REDDY

### రైతులను ఆదు కోవాలి...

మండల కేంద్రంలో అగ్రీమాపక కేంద్రంను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి.ప్రతి ఏటా విద్యుత్ షాట్ సర్క్యుట్‌తో పంటలు కాలిపోయి రైతులు నష్టాల పాలవుతున్నారు. ఏటా రైతులు నష్టపోతున్నా ఏ ప్రభుత్వం పరిహారం ఇవ్వటం లేదు.ఏటా పెట్టుబడులు పెట్ట లేక అప్పుల పాలవుతున్నాం.దీంతో పంట దిగుబడి కూడ తగ్గిపోతుంది.కనీసం ఈ ప్రభుత్వం అయిన రైతుల సమస్యలు తీర్చాలి. **జనార్ధన్‌రెడ్డి రైతు అడ్కిచెర్ల**

### ఏటా నష్టపోతున్నాం ...

జనవరి , పిబ్రవరి వచ్చిదంటే భయమేస్తుంది. సమయానికి చెరుకు పంటలు కోతలు కాక, కూలీలు రాక నానా ఇబ్బందులు పడుతున్నాం. పంట పోలాల నుండి విద్యుత్ వైర్లు ఉండటంతో ఏ సమయంలో విద్యుత్ షాట్ సర్క్యుట్ వచ్చి పంటలు పాడ వుతాయో తెలియటం లేదు. ం 12 నెలల పాటు పంటలు సాగు చేయడం ఓ వంతు అయితే, నెల రోజుల పాటు విక్రయాలు చేయడం కష్టంగా ఉంది. అందుకు పంట పోలాల నుండి విద్యుత్ వైర్లు తొలగించాలి. **రాంచెంద్రయ్య రైతు బండమీదిపల్లి**


M.Ramchanraiah



### అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి...

పెద్దేముల్ మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రంను వెంటనే ఏర్పాటు చేయాలి.అగ్నిమాపక కేంద్రం లేక ప్రతి ఏటా రైతులు నష్టపోతున్నారు.ఈ ప్రాతంలో చెరకు పంటలకు అనువైన నేలలు ఉండటంతో వందకు 80శాతం రైతులు అధికంగా చెరుకు పంటలు సాగుచేస్తున్నారు.గత పాలకులకు పలు మార్లు చెప్పిన లాభం లేదు.కనీసం స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వెంటనే స్పందించి అగ్రీమపక కేంద్రంను మంజురు చేయాలి. **ధన్‌సింగ్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు**

# రెడ్డి అసోసియేషన్ కీసరగుట్ట నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

### సంఘ అభివృద్ధికి నిరంతర కృషి : రెడ్డి అసోసియేషన్ కీసరగుట్ట అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,08):సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రెడ్డి అసోసియేషన్ కీసరగుట్ట అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి తెలిపారు.ఆదివారం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి క్షేత్రం వద్ద రెడ్డి అసోసియేషన్ కీసరగుట్ట (రి.నం: 431/2009 ) నూతన భవనంలో జరిగిన ఎన్నికల్లో సభ్యుల ఏకగ్రీవ సమ్మతితో నూతన కమిటీ ఏర్పడింది.

కమిటీ సభ్యులు:

అధ్యక్షుడు: రామిడి విజయ్ రెడ్డి.ప్రధాన కార్యదర్శి: బండారి శ్రీనివాస్ రెడ్డి.కోశాధికారి: రామిడి సుధాకర్ రెడ్డి.ఉపాధ్యక్షులు: గుర్రం వరకాంత్ రెడ్డి, బలిజోనిబావి అంజిరెడ్డి.ఆర్గనైజింగ్ సెక్రటరీలు: పన్నాల బాల్ రెడ్డి, బలిజోనిబావి రాజి రెడ్డి, కందాడి రాంగోపాల్ రెడ్డి.సలహాదారులు: బలిజోని బావి రాంరెడ్డి, పన్నాల బుచ్చి రెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, సింగిరెడ్డి బాలకృష్ణా రెడ్డి.ఈ కార్యక్రమంలో రామిడి పుల్లారెడ్డి, గుర్రం బస్వా రెడ్డి, సుంకరి కృష్ణా రెడ్డి, బలిజోని బావి రఘుపతి రెడ్డి, ఎడ్ల ప్రశాంత్ రెడ్డి, మేకల కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రెడ్డి అసోసియేషన్ కీసరగుట్ట (కీసర) సంఘం అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి మాట్లాడుతూ, సభ్యుల నమ్మకానికి కృతజ్ఞతలు. సంఘం అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తాను. సంస్థ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించగలం. అందరి సహకారంతో ముందుకు సాగుదాం అని పేర్కొన్నారు.

# ఈ దొంగ తోని చాలా జాగ్రత్తగా ఉండండి

### ★ తాండూరులో ఇదే దొంగ




తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 09)ః తాండూరు పట్టణంలో ఒక్క గుర్తు తెలియని దొంగ తిరుగుతున్నాడు.. ఆ దొంగ తో జాగ్రత్తగా ఉంటూ ఆ దొంగ గురించి సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వండి అంటూ తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్ ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటన లో పేర్కొన్నారు దొంగ ఫోటో తో కూడిన ఫోటో చిత్రాన్ని విడుదల చేశారు ఈ దొంగ తాండూరు ప్రాంతం లో నే తిరుగుతున్నాడు అని పేర్కొన్నారు తాండూరు లో రెండు రోజుల క్రితం రెండు చోట్ల భారీ చోరీలు జరిగిన విషయం తెలిసిందే దింతో పోలీస్ లు అప్రమత్తం గా ఉంటూ దొంగ కోసం గాలిస్తున్నారు.

# ఫిబ్రవరి 10 నుంచి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బ్యాంకర్స్ సమావేశాలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఫిబ్రవరి 10 నుంచి మండలాల వారీగా బ్యాంకర్స్ సమావేశాలు (జెఎంఎల్, బీసీ) నిర్వహించ నున్నారు. ఫిబ్రవరి 10న శామీర్ పేట, 11న ఘట్కేసర్, 12న మేడ్చల్, 13న మూసాపేట జిహెచ్ఎంసి , 14న కాప్రా జిహెచ్ఎంసి, 15న ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ ఆఫీస్‌లో మధ్యాహ్నం 3:30 గంటలకు సమావేశాలు జరుగనున్నాయి.

ప్రభుత్వ పథకాల పై సమీక్ష:

ఈ సమావేశాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సమీక్ష జరిపి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, డీఆర్‌డీఏ బ్యాంక్ లింకేజీ ద్వారా మంజూరు చేసిన పథకాల పురోగతి, బ్యాంకుల సహకారంపై చర్చించనున్నారు. ఎంపీడీవో ఆఫీసులు, జిహెచ్ఎంసి సర్కిల్ ఆఫీసుల్లో జరిగే ఈ సమావేశాలకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్డిఎం), ఎంపీడీవోలు, డిప్యూటీ కమిషనర్లు, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు హాజరవుతారు. అధికారులు సమయానికి హాజరై సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ సూచించారు.

# తెలంగాణలో బీజేపీకి బలమైన గాలి

బీఆరెస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు బీజేపీలో చేరారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీగా చేరికలు జరిగాయి.బీజేపీలో చేరిన వారు రామిడి బల్వంత్ రెడ్డి, స్వప్న శ్రీనివాస్ రెడ్డి, మంచాల స్వామి, పైళ్ల కొండల్ రెడ్డి, కావలి నరసింహ, మేకల రామ్ రెడ్డి, కొల్తూర్ కుమార్ తిమ్మాయ పల్లి, బండారి కృష్ణ, బండారు వెంకటేష్, జంగయ్య, కొండల్ రెడ్డి, లింగం, వెంకటేష్ గౌడ్, మహేశ్, శంకర్, నాగరాజు, రాజేశ్వర్, శ్రీకాంత్, నర్సింలు, రాజు, శ్రీధర్, మల్లేశం, బాలయ్య, యాదగిరి, మాధవరెడ్డి, నారాయణ, భిక్షపతి, రవి, విజయ్, అశోక్, రమేష్, శేషగిరి, చంద్రయ్య, గోపాల్, నాగరత్నం, పద్మ, సరోజ, లక్ష్మి తదితరులు.ఈ సందర్భంగా నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, తెలంగాణలోనూ ప్రజలు అధికంగా మద్దతు ఇస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని నమ్మకంగా చెప్పవచ్చు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పట్లోళ్ళ విక్రం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.నర్సంపల్లి గ్రామం నుండి కాంగ్రెస్, బీఆరెస్ పార్టీలకు చెందిన అనేక మంది నేతలు బీజేపీలో చేరడం, తెలంగాణ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేయనున్నదిగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# కేశవరం గ్రామంలో కూలీ ఆకస్మిక మృతి



షామిర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః కేశవరం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం పొలంలో పని చేస్తున్న కూలీ బొగ్గుల గణేష్ (32) అకస్మాత్తుగా కుప్పకూలి మృతి చెందాడు. స్థానికంగా తెలిసిన వివరాల ప్రకారం, ఫిట్స్ రావడంతో అతను స్పృహ తప్పి కిందపడిపోయాడు.సంఘటనపై సమాచారం అందుకున్న షామిర్పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిమిత్తం ఏర్పాట్లు చేశారు.

# రాబోయే ఎన్నికల్లో మైనారిటీలకు రిజర్వేషన్‌లు కల్పించాలి

### ముస్లిం సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకుడు, సీనియర్ జర్నలిస్టు సయ్యద్ ఇస్మాయిల్





బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 9 (మేజర్‌న్యూస్): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం కల్పించాలని ముస్లిం సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకుడు, సీనియర్ జర్నలిస్టు సయ్యద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. ఆదివారం బొంరాస్‌పేట్‌లో నిర్వహించిన తెలంగాణ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభా నిష్పత్తి ప్రకారం మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో ముస్లిం మైనారిటీల సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. మైనారిటీలను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటూ రాజకీయంగా ప్రాధాన్యత కల్పించడం లేదని ఆరోపించారు. అనంతరం తెలంగాణ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా అబ్దుల్ వాహబ్, ప్రధాన కార్యదర్శిగా ఆసిఫ్, కోషాధికారిగా మొహ్మద్ వసీమ్, కార్యదర్శిగా నవాజ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సలాంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు సయ్యద్ ఇక్బాల్, అబ్దుల్ వాహబ్, ఆసిఫ్, వసీమ్, నవాజ్, సలాం, ముస్తాఫ తదితరులు పాల్గొన్నారు.

# మహిమల గల తల్లి గరిగుట్ట పెద్దమ్మ

- భక్తి శ్రద్ధలతో పెద్దమ్మ తల్లికి బోనాలు
- జాతరలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు
- పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు
- పోలీసుల బందోబస్తు,మున్సిపల్ అధికారుల ప్రత్యేక ఏర్పాట్లు
- అమ్మవారికి పూజలు నిర్వహించిన కేఎల్ఆర్ దంపతులు







జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): భక్తిశ్రద్ధలతో గరిగుట్ట పెద్దమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించారు. నగర శివారు ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు, ఆహ్లాదకర వాతావరణం అటవీ ప్రాంతంలో మాదన్నగూడలో వెలసిన గరిగుట్ట పెద్దమ్మ తల్లినీ దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దట్టమైన అడవిలో వెలసిన అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, పోలీస్ అధికారులు, జల్ పల్లి మున్సిపల్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గరిగుట్ట పెద్దమ్మ తల్లి అమ్మవారి 47వ కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ నిర్వాహకులు కరణ్ కోట్ విఠల్ బాబా ఆదివారం ఉదయం 6గంటలకు అమ్మవారి పుట్ట బంగారం కమ్మటతో ప్రారంభించిన జాతర, మధ్యాహ్నం 1:30గంటలకు అమ్మవారి తొట్టెల ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలతో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం 4:గంటలకు అమ్మవారికి భక్తులు వడిబియ్యాలు పోసి, పటాలు వేసి అమ్మవారిని శాంతింప చేశారు.అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న సమ్మక్క, సారక్కల దిమ్మల చుట్టూ ప్రదక్షిణాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. జాతరకు వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ఆలయ ప్రాంగణంలో వంటావార్పు చేసుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి దంపతులు అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. హిందూ మతం దేవుళ్ళు ఏ ఒక్కరి సొత్తు కాదని, అందరం మతసామరస్యం పాటించినప్పుడే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని లక్ష్మారెడ్డి ప్రజలకు గుర్తు చేశారు. అమ్మవారి జాతర అంటే కుల మతాల, పార్టీలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. సమైక్య భావన అందరిలో రావాలని మహేశ్వరం నియోజకవర్గంతో, పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని గరిగుట్ట పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కరణ్ కోట్ విటల్ బాబా, దేప భాస్కర్ రెడ్డి, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కౌన్సిలర్లు బుడమల యాదగిరి, కే లక్ష్మీనారాయణ, యంజాల అర్జున్, దూడల శ్రీనివాస్ గౌడ్, మాస్నా రవికుమార్, చింత కింది నవీన్ గౌడ్, నవాజ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 12న మాడ్గుల మండలంలో మంత్రి సీతక్క పర్యటన


- అందుగుల, ఇర్విన్, మాడ్గుల, కొల్కులపల్లిల్లో మంత్రి సీతక్క, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డిలచే వివిధ అభివృద్ధి పనుల శంఖుస్థాపన
- ప్రజలు, పార్టీ శ్రేణులంతా హాజరై విజయవంతం చేయాలి : టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి



మాడ్గుల, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09): గ్రామాల అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్కమిటి కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి అన్నారు. తెలంగాణలో అధికారం చేపట్టిన 13నెలల కాలంలోనే ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను అమలుచేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండలంలోని అందుగుల, ఇర్విన్, మాడ్గుల, కొల్కులపల్లి గ్రామాలలో 16కోట్ల 10లక్షల రూపాయల నిధులతో చేపట్టే, పూర్తిచేసిన అభివృద్ధి పనులకు ఈనెల 12న రాష్ట్ర పంచాయతిరాజ్శాఖ మంత్రి దనసరి సీతక్క, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై శంఖుస్థాపన గావించనున్నట్లు ఆయన వె ల్లడించారు. ఆయా గ్రామాలలో అభివృద్ధి పనుల శంఖుస్థాపనకు విచ్చేస్తున్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలకు ప్రజలు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని టిపిసిసి కార్యదర్శి సూధిని కోరారు. ఈ మేరకు ఆదివారం మాడ్గుల మండల కేంద్రంలో మాజీ జడ్పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్,కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్రెడ్డి, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, రేవంత్మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేత, మహేష్, వెంకటేశ్వర్లుతో కలిసి సూధిని రాంరెడ్డి మంత్రి పర్యటన వివరాలను వెల్లడించారు.


# వైభవంగా శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణమహోత్సవం





తలకొండపల్లి, వేజర్న్యూస్ (ఫిబ్రవరి 09) : మండల పరిదిలోని వెల్జాల గ్రామ సమీపంలోని దేవుని గుట్టపై వెలసిన స్వయంభూ శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ధర్మకర్తలు గూడ యాదగిరి నరసింహయ్యశాస్త్రీ, శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా వేద పండితులచే నిర్వహించారు. దాదాపు 5కోట్ల రూపాయలు భక్తుల విరాళాలతో నిర్మించి దేవాలయన్ని బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని పచ్చని తోరనాలు, రంగురంగుల విధ్యుత్ ద్విపాలతో అత్యంత సుందరంగా తీర్చి దిద్దారు. భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించడానికి సల్వపందిర్లు ఏర్పాటు చేవారు. స్వామి వారి కళ్యాణం చూడడానికి చుట్టు ప్రక్కల గ్రామాలతో పాటు మండల పరిదిలోని వివిధ గ్రామాల భక్తులు, అదేవిధంగా షాద్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నగరం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి కళ్యాణములో పాల్గోన్నారు. వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణానికి ముఖ్య అథితులుగా రాష్ట్ర పర్యాటక శాఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టాస్క్ సీ ఓఓ ఐక్యత పౌండేషన్ ఛైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్యాదవ్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ రజిని సాయిచద్, మీషన్ భగీరత రాష్ట్ర మాజీ వైస్ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపిపిలు సిఎల్ శ్రీనివాస్యాదవ్, నిర్మల శ్రీశైలంగౌడ్లు హాజరై స్వామి వారి కళ్యాణములో పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం దాతలు ఏర్పాటు చేసిన అన్నదానము భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమం మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ రజిని సాయి చంద్, మాజీ మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ముజీబూర్ రెహ్మాన్, కేశవరెడ్డి, డోకూరి ప్రభకర్రెడ్డి, భగవాన్రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం మాజీ, ఏఎంసి డైరెటర్ వెంకట్రెడ్డి, పొద్దుటూరిఅశోక్బాబు, మాజీ సర్పంచ్లు, వివిధ మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మగూడ లో ఘనంగా అద్భుత బాలయేసు పుణ్యక్షేత్రం వార్షిక మహొత్సవాలు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 09) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడలో గల అద్భుత బాలయేసు పుణ్యక్షేత్రం వార్షిక మహొత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఉదయం జరిగిన ప్రార్థనలలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.ఈ (ఊరు పండుగ) వేడుకల్లో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కేరళ, తమిళనాడు, ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి అద్భుత బాలయేసును దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉదయం 4 గంటలకు ఫాదర్ తాతి రెడ్డి జయరాజ్, ఉదయం 5 గంటలకు ఫాదర్ మాదాసు ఆరోగ్య స్వామి, 6 గంటలకు బోయిగూడా నుంచి బాల యేసు తేరు ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభించారు. ఉదయం 11:30 గంటలకు బాల యేసు మహొత్సవ దివ్య బలి పూజ కార్యక్రమాన్ని కార్డినల్ పూల అంథోని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ ఛైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, నాయకులు గుడ్లపల్లి ధనరాజ్ గౌడ్, కాకుమాను చిన్నయ్య, పోలిశెట్టి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫంట్ జీసస్ స్కూల్లో ఏంజరుగుతోంది ? : కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్



శంషాబాద్, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 9) : ఇటీవల శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇన్ఫెక్షన్ స్కూల్లో చిన్నారిపై చోటు చేసుకున్న ఘటనపై కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇలా స్పందించారు. ఇన్ఫాంట్ జీసస్ పబ్లిక్ స్కూల్లో ఏం జరుగుతుంది జరిగిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. అక్కడ యాజమాన్యం చదువుతున్న పిల్లలపై అయితే చూపించడం లేదు ఇది విద్యా వ్యవస్థకే పెద్ద మచ్చగా మారుతుందని ఆయన అన్నారు. పసి పిల్లలపై రాక్షసంగా కర్కశంగా ప్రవర్తిస్తున్నటువంటి వారిని స్కూల్ యాజమాన్యం బస్సు డ్రైవర్గా ఇతరత్రా ఉద్యోగంలో నియమించుకోవడం మంచిది కాదని ఆయన అన్నారు. నిన్న జరిగిన ఘటన యావత్ తెలంగాణ సమాజంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై ఒక రకమైన చెడ్డ భావన కలుగుతుందని ఆయన అన్నారు. పిల్లలకు రక్షణ లేకుండా యాజమాన్యం వ్యవహరించడం మంచిది కాదని ఆయన అన్నారు. చిన్నారికి జరిగిన వెంటనే స్కూల్ యాజమాన్యం స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ చర్య సభ్య సమాజంలో వర్షించదగ్గది కాదని గట్టిగా స్పందించారు. వెంటనే బస్సు డ్రైవర్ ని చట్టబద్ధంగా శిక్షించాలి పాఠశాలలో గాని కళాశాలలో గాని ఇలాంటి ఘటన జరగకుండా చూడడానికి యాజమాన్యాలన్నీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చెబుతూ అప్రమత్తంగా ఉండాలని రాచమల్ల సురేష్ ఈ సందర్భంగా సూచించారు.

# ఓంకారేశ్వర దేవాలయంలో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి






కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు రెండవ రోజు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మంటపారాధన, దాన్య దివాసం, నవగ్రహ హవనం, పుష్పాదివాసం, మంగళహారతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం మహోత్సవానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ఆలయ ప్రాంగణంలోని విగ్రహాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, నాయకులు ఆనందం, వినోద్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు చంద్రకాంత్, రవి చందర్, ప్రకాష్, వినోద్, సతీష్, బుచ్చిలింగం, రమేష్, ఈశ్వరయ్య, శేఖర్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య
- రాపోలు శంకరయ్యను సన్మానించిన నత్తి మైసయ్య
- కీసరగుట్ట దేవాలయ డైరెక్టర్ గా రాపోలు శంకరయ్య



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః అంబేద్కర్ ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 312వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు శంకరయ్య హాజరై అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు.అనంతరం కీసరగుట్ట దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన రాపోలు శంకరయ్య ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ అట్టడుగు వర్గంలో పుట్టి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం కృషి చేస్తున్న రాపోలు శంకరయ్యకు కీసర దేవస్థానం కమిటీలో అవకాశం లభించడం ఆనందదాయకమని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగళ్ళ యాదగిరి,ఎర్రమైసి ఐలయ్య,బోడుప్పల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మైసగల్ల శివ,ప్రధాన కార్యదర్శి చిమ్మగళ్ళ శ్రీకాంత్, రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య,కామగళ్ళ బాబు, దానగళ్ళ సురేష్ ఎమ్మార్పీస్ ఏ రాజేష్,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# కోటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కి పది లక్షలు అందిస్తా

- తన కోట నుండి నిధులు మంజూరు చేస్తా
- ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః తాండూరు పట్టణంలోని పాత తాండూరు లో గల కోటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం తన కోట నుండి పది లక్షల రూపాయలు కేటాయిస్తా నని ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు దేవాలయంకు సంబందించిన ప్రతినిధులు, శివ స్వాములు ఆదివారం నాడు హైదరాబాద్ నగరంలోని పట్నం నివాసంలో కలిసి చీఫ్ విఫ్ కు విన్నవించారు ఈ నెల 13న నిర్వహించే శివ పార్వతుల కల్యాణనికి రావలిసిందిగా కోరారు దేవాలయం అభివృద్ధి కోసం నిధులు ఇస్తా అని పనులు ప్రారంభం చేసుకోవచ్చు అని చెప్పారు దేవాలయాలు అభివృద్ధి చెంద వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు తాము అడిగిన వెంటనే నిధులు కేటాహించడం పట్ల చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి కీ శివ స్వాములు ధన్యవాదములు చెప్పారు ఈ కార్యక్రమం లో శివ స్వాములు గాండ్ల శివ రాజ్, నర్సిములు, భీము, రవి కుమార్, వీరన్న, సాయికుమార్, జట్టప్ప, అనిల్ కుమార్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# వెస్టీజ్ బిజినెస్ తో జీవితం సక్సెస్ : అమృత్ రావు, భాస్కరానంద్



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం ఓపెన్ హాల్లో వెస్టీజ్ బిజినెస్ తో జీవితం సక్సెస్ అవుతుందని అమృత్ రావు, భాస్కరానంద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశంలోతయారవుతున్న వెస్టీజ్ ప్రొడక్టులు ఉపయోగించడంతో జీవితం సక్సెస్ చేసుకోవచ్చని వెస్టీజ్ నాయకులు అమృత్ రావు, భాస్కరానంద్లు తెలిపారు. ఎలాంటి రసాయనాలు లేకుండా ప్రకృతిలో లభించే అనేక రకాల మూలికలతో అనేక రకాల ప్రొడక్టు లు తయారు చేయబడుతున్న ఏకైక సంస్థ వెస్టీజ్ అని అన్నారు. నిత్యవసరాలకు ఉపయోగించే వస్తువులు డైరెక్టు సెల్లింగ్ చేస్తూ,టీం వర్క్ చేసుకుంటే చాలు ఆరోగ్యంగా జీవిస్తూ, ఆర్థికంగా మంచి లాభాలు పొందవచ్చునని వివరించారు.ఇందులో ఏఒక్కరి ద్వారా ఏఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టించనవసరం లేదని, ఎలాంటి మోసాలకు తావులేదని వివరించారుహోంకేర్,బ్యూటీ కేర్ తోపాటు దీర్ఘకాలిక రోగాల నిర్మూలనకు సంబంధించిన సప్లిమెంట్స్, వ్యవసాయంలోని అన్నిరకాల పంటలకు ఉపయోగపడే ఉత్పత్తులు ఉపయోగించి ఎంతోమంది రైతులు లాభసాటి వ్యవసాయాలు కొనసాగిస్తున్నట్లుగా పేర్కొన్నారు. వెస్టీజ్ లో టీంవర్క్ పెంచుకుని ఎంతోమంది యువతి యువకులు వేలు, లక్షల రూపాయలు గా నెలనెలా పొందుతూ,నిరుద్యోగ నిర్మూలనలో భాగస్వాములవుతున్నారంటే ఇదంతటికీ వెస్టీజ్ కారణమన్నారు.ఇప్పటికైనా ఎలాంటి సందేహం లేకకుండా వెస్టీజ్ లో జాయిన్ అవ్వాలని, మీతోటి వారిని డైరెక్టు సెల్లింగ్ బిజినెస్ లోకి మార్చి,మీ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సల్ డైరెక్టర్ కె.వెంకట్రాములు,క్రౌన్ డైరెక్టర్ బాలకృష్ణ, బిచ్చయ్య, ఎస్.వెంకటయ్య,మల్లేషం, అమృత తదితరులు పాల్గొన్నారు.

# జనగాంలో శివ పార్వతుల కళ్యాణం

## – భారిగ తరలి వచ్చిన భక్తులు





పెద్దేముల్ , మేజర్న్యూస్(పిబ్రవరి 09): పెద్దేముల్ మండల పరిదిలోని శ్రీ అనంత స్వామి ఆశ్రమ బృందావనంలో అదివారం శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణంలో వరుడు నుండి జనగాం గ్రామానికి చెందిన అసంతయ్య స్వామి కుటుంబ సభ్యులు ,వదువు నుండి ఓ భక్తుని కుటుంబ సభ్యులు కుర్చోని పురోహితులచే ఘనంగా వివాహం జరిపారు.మధ్యాహ్నం 12.30 నుండి 2గంటల మధ్య వివాహం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దయ్య మఠం ఎనమిదవ సంతతికి వారసుడు రామకృష్ణ పరబ్రమ్మస్వామి పాఠాధిపతి ముఖ్య అథితులుగా హజరయ్యారు. ఈ మేరకు ఆయన భక్తులకు ప్రవచపాలు భోదించారు.వారితో పాటు పెద్దేముల్, తాండూరు, బంట్వారం, కోటపల్లి, వికారాబాద్, మర్పల్లి, కర్ణాటక రాష్ట్రం నిడగుంద్యా, చత్రశాల, గరుడుపల్లితో పాటు పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గోన్నారు.ముందుగా శివ పార్వతులను గ్రామం వీదుగ గుండా ఉరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.శివ పార్వతుల కళ్యాణ అనంతరం రామకృష్ణ పరబ్రమ్మ స్వామి పీఠాధిపతి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తి అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

★ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



మోమిన్పేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09)ః న్యూస్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతుందని మర్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోవిందపూర్ గ్రామంలో . రూ. 5లక్షలఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో గ్రామాలకు నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సిసి రోడ్డు అంతర్గత రోడ్ల మురుగు కాలువలు మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ పటేల్, మండల ఉపాధ్యక్షుడు మహమ్మద్ హాజీ, మాజీ సర్పంచ్ పోచయ్య, కృష్ణా, సురేందర్ రాజు పాల్గొన్నారు.

## కొర్రెముల చైతన్య నగర్లో రియల్ ఎస్టేట్ కార్యలయం ప్రారంభం



ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(ఫిబ్రవరి 09) : పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల నాయకులు కోళ్ళ యాదగిరి నూతనంగా ఏర్పాటు చేసిన జై చైతన్య రియల్ ఎస్టేట్ కార్యలయాన్ని ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గ్యార లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ పులకంటి భాస్కర్ రెడ్డి, నాయకులు డొంకని బిక్షపతి గౌడ్, యరుకల దుర్గరాజు గౌడ్, గోపాల్ రెడ్డి, వీరేశం, బాలపెంటి, చిలుకల నర్సింగ్ యాదవ్, తదితర నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలి : మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్



యాచారం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని, సమిష్టి కృషితో అధిక స్థానాలను గెలుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చభాష అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను అవస్థలపాలు చేస్తుందని, ఈ యొక్క సంక్షేమం పథకం అర్హులైన ప్రజలకు అందడం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కెసిఆర్ హయాంలో ప్రజలే పాలకులుగా ఉన్నారని, ప్రతి సంక్షేమ పథకం గడపగడపకు అందిందని, ప్రతి ఒక్క టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంక్షేమ పథకాలు అందడంలో పాలుపంచుకున్నారని గుర్తు చేశారు. అదే మాదిరిగానే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమించి, పార్టీ గెలుపొందడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అత్యధిక సీట్లు గెలిచి, ప్రజలకు తుమ్మపై ఉన్న విశ్వాసాన్ని గుర్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి , మాజీ సర్పంచ్లు వర్త్యావత్ రాజు నాయక్, రమావత్ జగదీష్ నాయక్, హబీబుద్దీన్, బండిమీద కృష్ణ, పిఎసిఎస్ పైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య, శంకర్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు శశికళ, స్వరూప, కలమ్మ, నాయకులు బీ ఆర్ఎస్ యూత్ నాయకులు కాజు మొహమ్మద్, మండలి గోపాల్, సంగం రాజు వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

## గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 09 ) :షాబాద్ మండలం అంతారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల (ఎన్ఆర్ఇజిఎస్) నిధులతో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీలు వెంకట్ రెడ్డి,అశోక్, చెన్నయ్య, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి,శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,లింగం,బుచ్చయ్య,ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరాటే కోచింగ్ సెంటర్ ప్రారంభించిన.. అందెల

★గ్లాడియేటర్స్ కరాటే, తైక్వాండో అకాడమీలు ప్రారంభం ★మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 09): ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో మార్షల్ ఆర్ట్స్ విద్యను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని కరాటే కోచింగ్ సెంటర్ ప్రారంభించిన అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ 9వ డివిజన్ ప్రెస్ కాలనీలో చంద్రశేఖర్ సమక్షంలో గ్లాడియేటర్స్ కరాటే మరియు తైక్వాండో అకాడమీ కరాటే కోచింగ్ సెంటర్ ఆదివారము భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆందెల శ్రీరాములు యాదవ్ మాజీ కార్పొరేటర్ నిర్మల సునీత శ్రీకాంత్ గౌడ్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అలాగే గ్రీన్ హోమ్స్ కాలనీలో కీర్తి బ్యూటీ పార్లర్ ను కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ప్రస్తుత సమాజ పరిస్థితిలో మార్షలార్ట్స్ విద్యను ప్రతి ఒక్కరు కచ్చితంగా నేర్చుకోవాలని ముఖ్యంగా అమ్మాయిలు తమపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కొనేందుకు మార్షల్ ఆర్ట్స్ విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మార్షల్ ఆర్ట్స్ విద్యపై తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని ఆత్మ రక్షణతో పాటు క్రమశిక్షణ పట్టుదల




మానసిక,ధైర్యం ఏర్పడుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి 1,2 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి తోట అమరేందర్ రెడ్డి, పవన్ కుమార్, మహేందర్, జయంత్ రెడ్డి, ప్రవీణ్ చారికాలనీవాసులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



జిల్లేడు చౌదరి గూడ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి9): బీ ఆర్ ఎస్ హయాంలోనే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందాయని సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ పడకంటి వెంకటేష్ తెలిపారు. మండల కేంద్రము లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అంజయ్య యాదవ్ ఎంఎల్ఏ గా ఉన్న సమయంలో గ్రామాల రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. మాజీ ఎంఎల్ఏ అంజయ్య యాదవ్ ను విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ రాములు, మాణయ్య, నర్సింలు,నరేష్ గౌడ్,మల్లేష్,మాదారం నర్సింలు,బాలరాజు ఉన్నారు.

# చిత్రపురి కాలనీలోని ప్రజాభిప్రాయ సేకరణ...



మణికొండ, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 9) ః మణికొండ మున్సిపల్లోని బిఆర్ ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో ప్రభాకర్రెడ్డి చిత్రపురి కాలనీలో రో హౌసెస్కి వెళ్లి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లు, నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇక్కడి రిజార్వాయర్ ఎంతైనా ఉన్నదని, చిన్న పిల్లలకు కేటాయించిన టాట్ లాట్ ఆటస్థలంలో రో హౌలు కట్టారని తెలియపరుస్తూ, సోసైటి బై లాస్ప్రకారం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం చేయాలన్న వారు ముందుకు రావాలని ఉదాహరణకు రోడ్డు వేయడానికి మున్సిపల్ బడ్జెట్ కేటాయించినా కూడా వీరు అభ్యతరం చెప్పినందు వలన రోడ్డు దుస్థితి అలాగే కోనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతారాం దూళిపాళ మాట్లాడుతూ స్థానికులకు ఎల్లవేళల అండదండలుగా బిఆర్ఎస్ ఉంటుందని, సదరు అధికారులు సమస్యలపై స్పందించి కార్యరూపం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రమణమూర్తి, బాలాజీ, గుట్టమీది నరేందర్, మాల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్రావు, గౌరుకంటి విఠల్, బండమీది మల్లేష్, ఉపేంద్రనాథ్రె డ్డి, ఏర్పుల శ్రీకాంత్, యాలల కిరణ్, రామసుబ్బారెడ్డి, సందీప్, సుమ నళిని, బోడ్డు శ్రీధర్, తిరుపతి, మహేందర్, కుంబగళ్ల ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ప్రజలకు మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్కు వినతి



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09) : గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటి సదుపాయాన్ని కల్పించేందుకు చొరవ చూపాలని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్గౌడ్ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను వారు మర్యాదపూర్వకంగా కలిసి మంచినీటి సమస్యను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటి సదుపాయాలు సరిగ్గా లేక స్థానికంగా ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారన్నారు. ప్రతి నెల నీటి కోసం అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్గౌడ్, కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ వేణుగౌడ్, నార్సింగి మార్కెటింగ్ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, శ్రీకాంత్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహరాజ్ జయంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలి

★గిరిజన సంఘాల నాయకులతో కలిసి సన్నాహక సమావేశంలో ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్నాయక్

కడ్తాల్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09): గిరిజన బంజారాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతోత్సవాన్ని ఈనెల 15న కడ్తాల్ మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లుగావిస్తున్నట్లు లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని తాండాలు, గ్రామాలకు చెందిన గిరిజన సంఘాల నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, తాండల ప్రజలు తరలివస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవ వేడుకల సన్నాహక సమావేశాన్ని మండల కేంద్రంలోని గిరిజన సేవాలాల్ సేన సంఘం భవనంలో ఆదివారం ఏర్పాటుచేశారు. సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతినాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్నాయక్, గిరిజన



సంఘాల నేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నేతలు జవహర్లాల్ నాయక్, పత్యానాయక్, హిరాసింగ్, శంకర్నాయక్, బిక్కు నాయక్, శ్రీను, పాండు, హరిలాల్, వినోద్, తులసీరామ్, రాజు, కిషన్, లక్ష్మణ్, తులసి, పాండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెంగోల్‌లో శివపార్వతుల కళ్యాణం

### భారీగా తరలివచ్చిన భక్తులు



తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): తాండూరు మండలం చెంగోల్ గ్రామంఓ లో ఘనంగామల్లికార్జునస్వామి దేవాలయ23వ వార్షికోత్సవం సందర్భంగా శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో పార్వతిదేవి తరపున వడ్ల జ్యోతి, -విష్ణుమూర్తి దంపతులు, శంకరుడి తరపున ఎర్రమల్లి రాజేశ్వరి, సురేష్ దంపతులు కూర్చుని కళ్యాణం నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్యన కళ్యాణం జరిపారు. ఉదయం 5.30 గంటలకు సుప్రభాతం, రుద్రాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు శివపార్వతుల కళ్యాణం, 2గంటలకు మహా ప్రసాదం, 3 గంటలకు బోనాలు, పల్లకిసేవా, భజన కార్యక్రమం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలమ ధర్మకర్త మేఘమాల, వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి , కోశాధికారి బావనోళ్ల హన్మయ్య, ప్రధాన కార్యదర్శి గౌడి వెంకటేశం, కార్యదర్శి ఎం.శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు పులేందర్, బి.కృష్ణయ్య, బి.నర్సింహులు, ఇంద్రసేనారెడ్డి, గౌడి నర్సిం హులు, సందీప్ తదితరుల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళల్లో ఎమ్మెల్యే మనోహర్రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రవిగౌడ్, వడ్డె శ్రీనివాస్, ఉత్తంచంద్, జెర్నె నాగప్ప, రాములు -యాదవ్, గ్రామ పెద్దలు యువకులు తదితరులున్నారు.

## సూర్యోదయ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా భానోత్ చంద్రభాను నాయక్



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సూర్యోదయ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షుడిగా భానోత్ చంద్రభాను నాయక్. ప్రధాన కార్యదర్శిగా ధరావత్ మంజునాయక్. ఉపాధ్యక్షుడిగా కె. చంద్రమౌళి, కోశాధికారిగా భూక్య వేణుగోపాల్. ఆర్గనైజింగ్ సెక్రటరీ కాట్రా రమణారెడ్డి, సభ్యులుగా ధరవత్ సతీష్, వి. రాంచందర్. కె. నర్సిరెడ్డి, మల్లేష్ చారి. భానోత్ నవీన్ నాయక్లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు భానోత్ చంద్రభాను మాట్లాడుతూ... కాలనీ అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి అభివృద్ధి, కాలనీలోని సీసీ రోడ్లు. అంతర్గత డ్రైనేజీ పనులను పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తానన్నారు. కాలనీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుకుట్నాయక్. శైలకర్ రెడ్డి, ఎల్లయ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్ వేయించిన దాతన్నగారి జగత్ రెడ్డి





దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): దోమ మండల పరిధిలో నీ గుండాల గ్రామపంచాయతీలోని కొత్త కాలనీ( బావుల దగ్గర) దాదాపుగా 100 ఇండ్లు కలవు వీరికి త్రాగడానికి మంచినీరు కొరతగా ఉన్నందున ఇట్టి విషయం తెలుసుకున్న మనసున్ననాయకుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాతన్నగారి జగత్ రెడ్డి తన సొంత డబ్బులతో బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, బోయిని బాలరాజ్ మాజీ ఎస్ఎంసి చైర్మన్, కురువ పూర్ణయ్య బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కోళ్ల వెంకటయ్య, బోయిని వెంకటయ్య, కోళ్ల తిరుపతయ్య, ఏదుల నాగేష్, కోనేరు దత్తయ్య, చాకలిరమేష్, చింతి సాయిలు, పిట్ల వెంకటయ్య పాలేపల్లి ఎల్లప్ప, పిట్ల భీమయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా పండగలు జరుపుకోవాలి

### నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో ఉరుసులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): మహబూబ్ సువాని ఖాజా బంధనవజ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్న ఆదివారం మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉర్సు దర్గా ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపై ఉండాలని అన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలు ఆనాటి నుండి నేటి వరకు కలిసిమెలిసి ఉంటూ జీవనం సాగిస్తారని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రజలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిహెచ్ పెంటమ్మ, మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, కృషి రత్న అవార్డు గ్రహీత సిహెచ్ నరసింహ, మాజీ ఏఎంసీ చైర్మన్ హజారుద్దీన్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్ అలీ, బిఆర్ఎస్



పార్టీ ఉపాధ్యక్షులు రైస్ అహ్మద్ ఖాన్, యూత్ నాయకులు హరికృష్ణ రెడ్డి, శంషొద్దీన్, ఖదర్, కురుమ శ్రీనివాస్, బాలు గ్రామ పెద్దలు అయూబ్, జాని ముస్తఫా, అమీర్ అలీ, శ్రీనివాసరెడ్డి, భూపతిరెడ్డి వివిధ గ్రామాల ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15న జాతీయ రాష్ట్ర సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి

### ★ సేవాలాల్ సేన ధర్మ జాగరణ సమితి అధ్యక్షులు శ్రీశ్రీ కిషన్ స్వామి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): గిరిజన సంస్కృతి ఫిబ్రవరి 8 బంజారా ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి 15 నాడు రాష్ట్ర సాధన సెలవు దినంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనీ ప్రకటించాలని సేవాలాల్ సేన ధర్మ జాగరణ సమితి అధ్యక్షులు శ్రీశ్రీ కిషన్ స్వామి శ్రీ సంపత్ సేవాలాల్ మహారాజ్ కోరారు. 17వ శతాబ్దం కాలం సమాజాన్ని ముందు నుండి మత్తు ధూమపానంకు దూరంగా ఉండాలని గిరిజన తండాల ఉన్నతమైన దైవ మార్గంలో ప్రయాణం చేయాలని ప్రయాణం చేయాలని యావత్ భారత దేశం మొత్తం తిరిగి బంజారాలకు ఆదర్శ పురుషుడు అయ్యారు. ఆంగ్లీలపై యుద్ధం చేయడం ధర్మ ప్రచారం ఆర్థిక సంస్కరణలు ధర్మాన్ని రక్షించడం వంటి ఇంతటి ఘన చరిత్ర కలిగిన సద్గురు సంపత్ శ్రీశ్రీ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా కేంద్ర, రాష్ట్రం యావత్ గిరిజన సమాజం ఫిబ్రవరి 15వ తేదీన నిర్వహించాలని జాతి చరిత్ర భారతదేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంగా వ్యాపించేందుకు కృషి చేయాలని ఫిబ్రవరి 15వ తేదీన సాధారణ సెలవు దినంగా ప్రకటించి సంపత్ సేవాలాల్ జీవిత చరిత్ర తెలియజేయాలని కోరుతూ శ్రీశ్రీ కిషన్ స్వామి మహారాజ్ ప్రభుత్వాన్ని కోరారు.

## కిష్టాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 8 లక్షల రూపాయల వ్యయం తో నూతనంగా సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడకే మరింత గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శేషారెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ నరసింహ చారి, కృష్ణారెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మడిగా నర్సింలు, శివకుమార్ గౌడ్, నీరటి శేఖర్ , మాజీ సత్యమ్మ నరసింహులు, నర్సింలు గౌడ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు సన్మానం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): దోమ పర్యటనలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ను అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ దోమ మండల్ అధ్యక్షులు ఆర్.బంధ్యయ్య వారి కార్యవర్గం ఎమ్మార్పీఎస్ దోమ మండల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## నాగారం మున్సిపాలిటీలో పదవి కాలం ముగింపు

### 9వ వార్డులో మాజీ కౌన్సిలర్‌కు ఘన సన్మానం



కీసర,మేజర్‌న్యూస్:నాగారం మున్సిపాలిటీ పాలక మండలి 5 సంవత్సరాల పదవి కాలం పూర్తి సందర్భంగా 9వ వార్డులోని విజయపురి కాలనీ వెల్ఫేర్ కార్యాలయ ప్రాంగణంలో మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం విజయపురి కాలనీ అధ్యక్షుడు సత్యంరాజు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ, పదవులు మారినా ప్రజా సేవ కొనసాగుతూనే ఉంటుంది అని, గత ఐదు సంవత్సరాలుగా అందించిన మద్దతుకు సర్వదా రుణపడి ఉంటానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో విజయపురి కాలనీ సభ్యులు చెండి శ్రీనివాస్,కే.కే రాజు, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి, సోమరాజు, నాగ చారి, శ్రీనివాస్, బండార్లంక రామకృష్ణ, గీసా యాదగిరి, రాము, మారేష్, యాకయ్య, కన్నేకంటి సురేందర్ చారీ, జ్ఞానేశ్వరి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా శివ మహా పడిపూజ




మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09): మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో శివ గురు స్వామి శ్రీధర్ గౌడ్ నివాసంలో శివ రెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా శివ మహా పడిపూజ నిర్వహించడం జరిగింది. కన్నె సాములు, గురు స్వాములు కలిసి మహా పడిపూజను చేశారు. 41 రోజు కఠోర దీక్షను పొంది పడిపూజ చేయాలని ప్రతి ఒక్క స్వామి దీక్షతో నియమ నిబంధనలతో పూజకు హాజరైన రు . భాజా భజంత్రీలతో ఆటపాటలతో శివ పడి ముంటించినారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి సీస్ చైర్మన్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, రమేష్, పర్శరాములు, శ్రీను, శ్రీకాంత్ సురేందర్, శివ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గండి చిత్తారమ్మ జాతరలో భక్తుల రద్దీ.. నేతల సందడి...

▶▶ శ్రద్ధా-భక్తులతో అంగరంగ వైభవంగా జాతర మహోత్సవం ▶▶ పాల్గొన్న కాంగ్రెస్ ముఖ్య నేతలు





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): మేడ్చల్ నియోజకవర్గంలోని శామీర్‌పేట్ మండలం పొన్నాల్ గ్రామంలో గండి చిత్తారమ్మ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ, గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆహ్వానం మేరకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు. తీర్థ ప్రసాదాల పంపిణీతో పాటు భక్తులకు వివిధ సౌకర్యాలు అందించడంతో జాతర మరింత భక్తిశ్రద్ధలతో సాగింది.

నేతల హాజరు – విశేషం

ఈ ఉత్సవానికి మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట్ శ్రీనివాస్, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్, ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమలత, కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై హారిక తదితరులు హాజరయ్యారు.

మాజీ ప్రజా ప్రతినిధులూ జాతరలో

జాతర సందర్భంగా మాజీ ఎంపీటీసీ మహేందర్ యాదవ్, మాజీ సర్పంచులు దోసకాయల వెంకటేశ్, నర్సింహులు, పొన్నాల మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచులు గడ్డం రమేష్, రమేశ్ తదితరులు హాజరై అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

జాతరలో భక్తజనం భారీగా తరలి రాగా...

ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ భారీగా కనిపించింది. తీర్థ ప్రసాదాల పంపిణీ, ప్రత్యేక పూజలతో జాతరను భక్తిశ్రద్ధలతో జరిపారు. పట్టపగలే తీర్థయాత్రను తలపించేలా భక్తజనం తాకిడి నెలకొంది. జాతర విజయవంతంగా ముగియడంతో భక్తులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# నేరాల అదుపులో సీసీ కెమెరాల పాత్ర అమోఘం

## మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 09):నేరాల అదుపులో సీసీ కెమెరాలు ఎంత దోహదం చేస్తాయని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాడు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్గూడ 26వ,6వ డివిజన్ గడ్డం ఎంక్లేవ్ ఫేస్ 1 లో సీసీ కెమెరాలను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు... గతంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పోలీస్ వారికి నూతన వాహనాలు అందజేయడం జరిగిందని అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు అనుసంధానం చేసి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడం, తద్వారా కంపెనీలు తరలి రావడం విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి బి ఏం సీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి మాజీ కార్పొరేటర్ ఏనుగురు రామిరెడ్డి, నాయకులు ముత్యాల కృష్ణ గుర్రం సాయి కిరణ్ రెడ్డి, అశోక్ నాయకులు, కాలనీవాసులు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సూరజ్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 09) :తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ ప్రజలందరూ సహకరించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డ్ పరిధిలోని సూరజ్ నగర్ కాలనీ ఫేజ్-3 లో కమ్యూనిటీ హాల్ ను రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, నూతన రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. కాలనీ వాసులు కలిసికట్టుగా ఉండి కమ్యూనిటీ హాల్ ను నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్, కోశికె ఐలయ్య, కుంట గోపాల్ రెడ్డి, విజయానంద్ రెడ్డి, సామా బీం రెడ్డి, దాసరి సుధాకర్ రెడ్డి, మేతరి దర్శన్, గుండా ధనరాజ్, బొక్క రవీందర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నీరజ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి డికె అరుణ



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09) : షాద్‌నగర్ పట్టణంలో ఇటీవల ప్రైవేటు పాఠశాల భవనంపై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ నీరజ్ కుటుంబాన్ని ఆదివారం మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ పరామర్శించారు. షాద్‌నగర్ పట్టణ బీజేపి అధ్యక్షుడు హరిభూషన్ కుమారుడు నీరజ్ అకాల మృతిపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి ఆత్మహత్యకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నవయసులో మనసు గాయపడి తొందరపాటు నిర్ణయం తీసుకుని విద్యార్థి మృతిచెందిన ఘటన తనను ఎంతో కలచివేసిందని ఆమె అన్నారు. హరిభూషన్ కుటుంబాన్ని ఇలాంటి పరిస్థితుల్లో కలుసుకోవలసి వస్తుందని ఊహించలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆమె వెంట ఉన్నారు.

# ఈ ప్రభుత్వంలోనైనా సర్పంచ్ కుర్చీ దళితులకు దక్కేనా

▶▶ దళితులకు సర్పంచ్ పదవి అందని ద్రాక్షే నా...

▶▶ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కోస్గి శివకుమార్





చౌడాపూర్, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 09): పరిగి నియోజకవర్గంలోని చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో దళిత సామాజిక వర్గానికి సర్పంచ్ పదవి అందని ద్రాక్షా లా మారిందని మందిపాల్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కోస్గి శివకుమార్ ప్రెస్ మీట్ పెట్టి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్రం తదనంతరం 2019 వరకు కూడా బీసీ సామాజిక వర్గానికె సర్పంచ్ కుర్చీ పరిమితం అవడం పట్ల ఆ గ్రామ ప్రజలు రాజకీయ నాయకుల పై,అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. గత 20 ఏళ్లుగా సర్పంచ్ పదవి కోసం దళితులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సర్పంచ్ కుర్చీ దక్కేలా లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారైనా ఈ ప్రభుత్వ హాయంలో దళితులకు సర్పంచ్ కుర్చీ దక్కేలా ఎస్సీ సామాజిక వర్గీకరణ నేపథ్యంలో ఉన్నతాధికారులు దళితులకు సర్పంచ్ కుర్చి దక్కేల ఈసారైనా మార్పునకు శ్రీకారం చుట్టాలని అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు ఉన్నత అధికారులను కోరారు. గత 40 సంవత్సరాలుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతలే సర్పంచ్ పదవిని అనుభవిస్తూ ఒక్కసారి కూడా ఉప సర్పంచ్ పదవిని కూడా అనుభవించడానికి నోచుకోలేను దళిత సామాజిక వర్గం ఎక్కడైనా ఉంది అంటే అది మందిపల్ గ్రామంలోనే అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హాయంలోనైనా ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ సీటు కేటాయించి.. సర్పంచ్ కుర్చీ పై దళితుడిని చూసే భాగ్యం కలిగిస్తుందా లేదా అని పలువురు దళిత సంఘాల నాయకులు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మొగులయ్య, వెంకటయ్య, యాదయ్య, చెంద్రయ్య, నర్సిములు, బన్నీ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీసుల చొరవ

▶▶ పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత!

▶▶ ఫోన్ పోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలి

▶▶ సీఐ కస్పరాజు శ్రీనివాస్



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09): కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను కీసర క్రైమ్ టీం సభ్యులు, డిటెక్టివ్ సబ్-ఇన్‌స్పెక్టర్ జి. వెంకట నారాయణ నేతృత్వంలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి, నాలుగు సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. ఈ సందర్భంగా కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ కస్పరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ, పోలీసుల సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు తిరిగి పొందడం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ప్రజలు ఎప్పుడైనా తమ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే, వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను ట్రాక్ చేయగలమని సూచించారు. అలాగే, మోసగాళ్ల నుంచి అపరిచిత లింకులు, సందేశాలు రావడం గమనించినప్పుడు అవి నకిలీవని గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరికీ వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంక్ అకౌంట్ సమాచారం తెలియజేయకుండా మోసపూరిత కాల్స్‌కి స్పందించకూడదు అని శ్రీనివాస్ ప్రజలకు హెచ్చరిక చేశారు. రికవరీ చేసిన సెల్‌ఫోన్లను ఆదివారం కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ కస్పరాజు శ్రీనివాస్ బాధితులకు స్వయంగా అందజేశారు. తమ విలువైన మొబైళ్లను తిరిగి పొందిన వారు కీసర పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత గంగా నది జలాల పంపిణీ

## ★ విశ్వభారత్ మీడియా తెలంగాణ కోఆర్డినేటర్ కే సంగమేశ్వర చారి

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః ఉత్తర్ ప్రదేశ్ లోప్రయాగ్ రాజ్ లో కొనసాగుతున్న మహా కుంభమేళలో స్నానం చేస్తే కోటి జన్మల పుణ్యం లభిస్తుందని భక్తులు ప్రగాఢ విశ్వాసం అందులో భాగంగానే త్రివేణి సంగమం లో స్నానం ఆచరించేందుకు భక్తులు కోటానుకోట్ల తరలి వెళ్తున్నారు. అంతటి పవిత్రమైన ప్రదేశానికి వెళ్లలేని వారికోసం ఆధ్యాత్మిక సేవలో పరితపిం చేందుకుగాను విశ్వభారత్ మీడియా అరుదైన అవకాశాన్ని కల్పించింది. అనంతమైన పాపాలను తొలగించేందుకు గాను పవిత్ర త్రివేణి సంగమనది జలాలను దేశవ్యాప్తంగా భక్తులకు అందించేందుకు సంకల్పించింది విశ్వభారత్ మీడియా తెలంగాణ కోఆర్డినేటర్ మోమిన్ పేటకు చెందిన కే సంగమేశ్వర చారి అన్నారు. ఇలాంటి పవిత్ర నదిలో ఎందరో సాధువులు ఆగోరులు మఠాధిపతులు పీఠాధిపతులు నాగ సాధువులు అర్చకులు శివయోగులు భక్తులు పాల్గొని స్నానమాచరించితమ జన్మను సార్థకం చేసుకుంటున్నారు. ఈ జన్మలో మహా కుంభమేళ రావడం మన అదృష్టం కాబట్టి ప్రతి ఒక్కరు ఈ పవిత్ర నదిలో స్నానం ఆచరించి తమ యొక్క పాపాలు గ్రహ బాధలు గృహ బాధలు ప్రయోగ బాధలను తొలగిపోతాయని ముక్తికి మార్గం లభిస్తుందని. విశ్వ భారత్ మీడియా తెలంగాణ కోఆర్డినేటర్ హే సంగమేశ్వర చారి ఇప్పటివరకుసుమారు 1000 మంది భక్తులకు పవిత్ర గంగా నది జలాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రయాగ్ రాజ్ లో కొనసాగుతున్న మహా కుంభమేళలో స్నానం చేస్తే కోటి జన్మల పుణ్యం లభిస్తుందని భక్తులు ప్రగాఢ విశ్వాసం. అందులో భాగంగానే త్రివేణి సంగమం లో స్నానం ఆచరించేందుకు భక్తులు కోటానుకోట్ల తరలి వెళ్తున్నారు. అంతటి పవిత్రమైన ప్రదేశానికి వెళ్లలేని వారికోసం ఆధ్యాత్మిక సేవలో పరితపించేందుకుగాను విశ్వభారత్ మీడియా అరుదైన అవకాశాన్ని కల్పించింది. అనంతమైన పాపాలను తొలగించేందుకు గాను పవిత్ర త్రివేణి సంగమనది జలాలను దేశవ్యాప్తంగా భక్తులకు అందించేందుకు సంకల్పించిందిఎన్నజన్మల పాపాలు తొలగిపోతాయని. మోమిన్ పేటకు చెందిన కే సంగమేశ్వర చారి అన్నారు. ఇలాంటి పవిత్ర నదిలో ఎందరో సాధువులు ఆగోరులు మఠాధిపతులు పీఠాధిపతులు నాగ సాధువులు అర్చకులు శివయోగులు భక్తులు పాల్గొని స్నానమాచరితమ



జన్మను సార్థకం చేసుకుంటున్నారు. ఈ జన్మలో మహా కుంభమేళ రావడం మన అదృష్టం కాబట్టి ప్రతి ఒక్కరు ఈ పవిత్ర నదిలో స్నానం ఆచరించి తమ యొక్క పాపాలు గ్రహ బాధలు గృహ బాధలు ప్రయోగ బాధలను తొలగిపోతాయని ముక్తికి మార్గం లభిస్తుందన్నారు. విశ్వ భారత్ మీడియా తెలంగాణ కోఆర్డినేటర్ సంగమేశ్వరచారిఆధ్వర్యంలో సుమారు 1000 మంది భక్తులకు పవిత్ర గంగా నది జలాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# ఏరో బిక్స్ ఛాంపియన్ షిష్ పోటీలలో కొంతం నిశాంత్ రెడ్డి గోల్డ్ మెడల్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 09) : పోచారం మున్సిపాలిటీకి చెందిన కొంతం నిశాంత్ రెడ్డి తమళనాడులో జరిగిన ఏడవ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ ఏరో బిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా నిశాంత్ రెడ్డిని కోచ్ రాజా సింగ్‌లను ఆదివారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత తము ఎంచుకున్న రంగంలో రాణించడానిక నిత్య సాధన ఎంతో అవసరమని అన్నారు. కృషి పట్టుదలతో సాధన చేసినప్పుడే ఇటువంటి విజయాలు సొంతమైతాయని గుర్తు చేశారు.

# శామీర్‌పేట పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ★ మధుర స్మృతులతో జ్ఞాపకాల సందడి



శామీర్‌పేట,మేజర్ న్యూస్( ఫిబ్రవరి 09)ః కాలం మారినా అనుబంధాలు మారవు ఆప్యాయత తగ్గదు! ఈ మాటను నిజం చేస్తూ, శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు తమ బాల్య స్నేహాన్ని నూతనంగా అలంకరించుకున్నారు. ఆదివారం లియోనియా వేదికగా జరిగిన ఆత్మీయ సమ్మేళనం మధుర జ్ఞాపకాలతో సందడిగా మారింది.గురువులను చూసిన ఆనందం, స్కూల్ రోజుల జ్ఞాపకాలతో తడిసిన హృదయాలు ఈ సందర్భం వారిని మళ్లీ చిన్నారులుగా మార్చింది. ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపుగా విద్యార్థులు వారిని శాలువాలతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ నవ్వులు పూయించారు.మీరు సాధించిన విజయాలే మా ఆశయసాఫల్యం, అంటూ ఉపాధ్యాయులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుక అందరికీ చిరస్మరణీయంగా నిలిచింది.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః మండలం పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తోనే సాధ్యమని యాలాల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,తాండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అగ్గనూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రూ 10 లక్షలతో నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... యాలాల మండలంపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అందుకు అనుగుణంగా ఉపాధి హామీ విధుల ద్వారా ప్రతి గ్రామానికి దాదాపు పది లక్షల నిధులను కేటాయించి సీసీ రోడ్డు పనులకు తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మత్స్య సహకార సంఘం చైర్మన్ అధ్యక్షులు శ్రీధర్, అగ్గనూర్ మాజీ ఎంపీటీసీ గరివప్ప,అగనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప,కాంగ్రెస్ మండల యువజన సంఘం నాయకులు విరేశం,ముదిరాజ్, ఎస్ఎంసి ఉప్పరి వెంకట్, నరేందర్,హన్మంత్ పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారుల విచారణ వేగవంతం :ఆ ర్ఐ శివచరణ్



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః మండలం పరిధిలోని ముద్దాయిపేట్ గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులో భాగంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల విచారణ వేగవంతం కొనసాగిస్తున్నారు.గ్రామంలో ఆర్ఐ శివచరణ్ మాట్లాడుతూ...నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు. గ్రామంలో సుమారు 80నుండి 100మంది వరకు కొత్త రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు అంశాలపై ప్రజా పనుల్లో దరఖాస్తు చేసుకున్నారు, ఆయన వెంట విఆర్ఎ నర్సింహా తదితరులు ఉన్నారు.

# హైనా దాడితో లేగా దూడ మృతి



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః దోమ మండలపరిధిలోని దొంగ ఎన్కేపల్లి గ్రామానికి చెందిన రైతు పిల్లి సాయి బాబు పొలం దగ్గర తన అవుల షెడ్డు దగ్గర శనివారం రాత్రి లేగ దూడ పై హైనా దాడి చేయడం జరిగింది. ఇట్టి దాడిలో లేగ దూడ పై దాడి చేసి చంపడం జరిగింది. అటవీశాఖ అధికారులకు సమాచారం అందిస్తే వారు హైనా అని తెలిపారు. గ్రామంలోని రైతులు తమ తమ పొలాల దగ్గర పశువులు ఉన్న వారు జాగ్రత్తగా ఉండగలని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

# ఆత్మీయ సన్మానం

## ★ మాజీ కార్పొరేటర్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులకు ఘన సన్మానం



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః బోడుప్పల్ నగర పాలక సంస్థ 14వ డివిజన్ పరిధిలోని ఆర్ఎన్ఎస్ రాయల్ మెడల్స్ కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి దంపతులను డివిజన్ వాసులు ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ కార్పొరేటర్ గా ఐదు సంవత్సరాలు విజయవంతంగా బాధ్యతలు పూర్తి చేసుకుని కాలనీల అభివృద్ధికి సహకరించినందుకుగాను నేడు చిరు సత్కారంగా వారిని సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు.వారు రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని కాలనీ వాసులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు జలంధర్ రెడ్డి శరత్,నరేందర్, రాజు,ప్రవీణ్ రెడ్డి కార్తీక్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతా

## ★ స్వరాజ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మేకల యాదగిరి రెడ్డి ఎన్నిక



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని మల్లికార్జున నగర్, స్వరాజ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు,మధ్య ఐకమ త్యానికి, కుటుంబాల మధ్య స్నేహం, మమతానుబంధాలు పెంపొం దించడంలో కాలనీలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తానని కాలనీలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ సమస్యలను పరిష్కారిస్తూ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతానన్నారు. కాలనీలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికకు సహకరించిన మాసయ్యగౌడ్, నాగభూషణం గౌడ్, శ్రీహరి, వెంకటేష్, రామకృష్ణ, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, చారి, సర్వేశ్, దర్మయ్య ఒగ్గు, బాల్‌రాజ్, శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

# లాల్‌గడి మలక్‌పేటలో బోనాల వేడుకలు

## శక్తి స్వరూపిణి అమ్మవారికి ఘన నైవేద్యం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 09):భక్తి గల మనసుకు దేవుడు దూరం కాదు! అన్న నానుడిని మరొకసారి నిజం చేస్తూ, శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామంలో ఆదివారం బోనాల మహోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది.గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో ఉన్న నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, వేదోక్త హోమాలు నిర్వహించగా, మహిళలు నెత్తిన బోనాలను పెట్టుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో గ్రామం అంతా అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగింది.అమ్మవారి కృపతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. గ్రామస్థులు, భక్తులు భారీగా తరలివచ్చి ఉత్సవాన్ని అద్భుతంగా నిర్వహించారు.

### దివ్యాంగ విద్యార్థులకు బస్సు పాసులు అందించిన జుర్కి రమేష్



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09) : పిల్లోనిగూడ గ్రామంలో 25 మంది వికలాంగులకు బస్సు పాసులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుర్కి రమేష్ పటేల్ డోనట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి రాజు, వీరచారి, భీష్మ, కిష్టయ్య, మల్లేష్, లింగం, శ్రీనివాస్, సంపత్, భాను తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలకు విరాళం



జిల్లేడు చౌదరి గూడ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి9): మండల కేంద్రం జిల్లేడు లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు విరాళం అందించారు. జిల్లేడు గ్రామానికి చెందిన బెక్కం శశిధర్ ఆదివారం రూ. 50 వేలు అందించారు. ఈ మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. అందుకు గ్రామస్థులు అభినందించారు. మాసుల సత్తయ్య, బాలయ్య, ఏళ్ళేశ్వర్, ప్రభాకర్, భరత్, రాజు, మహేష్, చెన్నయ్య, మైసయ్య అన్నారు.

### ఉచిత కంటి వైద్య శిబిరాను ప్రజలందరూ సద్వినియోగించుకోవాలి : మేతరి దర్శన్





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(ఫిబ్రవరి 09) : మున్సిపాలిటీ ప్రజలు అందరూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేతరి దర్శన్ అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి కార్యాలయం వద్ద సంతోష్ నగర్ లో గల శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కళ్ళజోడులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేతరి దర్శన్ మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పల్స శ్రవణ్ గౌడ్, శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి సిబ్బంది చంద్ర శేఖర్, రాజేష్, కల్పన, శిరీష, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### పోగొట్టుకున్న సెల్ ఫోన్, పర్సు మహిళకు అందజేసిన పోలీసులు

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 9 ) ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణంలోని ఆర్టీసీ ప్రాంగణంలో అమ్రాబాద్ కు చెందిన పర్వీన్ బేగం అనే మహిళ తన సెల్ ఫోన్, పర్సును పోగొట్టుకున్నారు. వెంటనే ఆమె ఆమనగల్లు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసింది. విధి నిర్వహణలో ఉన్న ఏఎస్ఐ పి. బాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, కానిస్టేబుళ్లు మహేందర్, శివారెడ్డిలు చాకచక్యంగా మహిళకు చెందిన సెల్ ఫోన్, లొకేషన్ ద్వారా ట్రాప్ చేసి పది నిమిషాల్లోనే పోగొట్టుకున్న సెల్ ఫోన్, పర్సును తిరిగి మహిళలకు అప్పగించినట్లు ఏఎస్ఐ బాల్ రెడ్డి తెలిపారు. దీంతో మహిళ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా పది నిమిషాల్లో కేసును చేదించి బాధిత మహిళలకు పోగొట్టుకున్న ఫోను. పర్సును అందజేసిన కానిస్టేబుల్స్ ను సీఐ ప్రమోద్ కుమార్, ఎస్సై వెంకటేష్ అభినందించారు.

# రెండోరోజుకు చేరిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

### స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన మాజీ సర్పంచ్, భక్తులు





కడ్తాల్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09): కడ్తాల్ మండల కేంద్రంలోని లక్ష్మి చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రెండోరోజుకు చేరాయి. ఈనెల 14వరకు కొనసాగే ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు శనివారం స్వామివారికి వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వస్తి పుణ్యాహవాచనము, విష్వక్సేన పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణము, అంకురార్పణ తదితర కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, ఆలయకమిటి చైర్మన్ పాలాది ఆంజనేయులు, స్థానిక నాయకులు, భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు జంగారెడ్డి, సాయిరెడ్డి, బ్రహ్మచారి, వెంకట్‌రెడ్డి, శ్రీ రాములు, గూద రాములు, నరేందర్‌రెడ్డి, రాఘవేందర్, అశోక్‌రెడ్డి, పాండు, మల్లేష్, నాగరాజు తదితరులతో పాటు అర్చకులు వెంకటేశ్వర శర్మ, తిరునగరి వేణుగోపాల్, శ్రీధర్ శ్రీమన్నారాయణ, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘాలు సమావేశం



మణికొండ, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 9) ః మణికొండ మున్సిపల్‌లోని వాసవి మాత అమ్మవారి గుడి నిర్మించడం కోసం మణికొండలెన్న వివిధ ఆర్యవైశ్య సంఘాలు అందరు కలిసి ఎర్రం శ్రీనివాస్ ఇంట్లో బోడ్డు శ్రీధర్ సమక్షంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కమిటి నిర్ణయం మేరకు వివిధ రాజకీయ పక్షాలను కలిసి వాసవి మాత గుడి కోసం మణికొండలో స్థలం కేటాయించాలని విన్నవించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సముద్రాల రమేష్, శ్రీహరి, బద్రీనాథ్, నాగరాజు, మణిరత్నం, ప్రవీణ్, సాయిరాం, సురేష్, కృష్ణ, శివప్రసాద్, వేణు, స్రవంతి, సమంత, లాస్య, రక్షిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ కేఫ్‌ను ప్రారంభించిన భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09):మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సయ్యద్ అఫ్జల్ ఏర్పాటు చేసిన బాలాపూర్ కేఫ్ ను ఆదివారం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రి, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో మహిళలు చేరిక

★ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికిన ఎం ఎం సి బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి




బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 09): మాజీ వార్డ్ నెంబర్లు , కంటెస్టెడ్ ఎంపీటీసీ లతో కలిసి భారతీయ జనతా పార్టీ లో చేరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేకమంది మాజీ వార్డు మెంబర్లు కంటెస్టెంట్ ఎంపీటీసీ కాసోజు హార్పిత అలిశెట్టి కల్పన, పున్న గాయత్రి, యెల్లంకి రేణుక నడికుడి వర్షిత కాంచనపల్లి మాధురి, లక్ష్మి తదితరులు కలిసి మీర్పేట్ బిజెపి కార్యాలయం వద్ద పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మీర్పేట్ బిజెపి మాజీ కార్పొరేటర్లు గోవర్ధన్ రెడ్డి, కీసర హరినాథరెడ్డి, ఏ. భీమరాజు, బిజెపి సీనియర్ నాయకులు లాస్య హరిత, కాసోజు రాధాకృష్ణ, కే.శ్యాంసుందర్, కార్తీక్ సాగర్, ఎన్. చందు, ఎం. శివకుమార్ చారి, శ్రీనివాసాచారి, మనీషా ప్రభాకర చారి, అనిల్, భాస్కర్, గుండప్ప నవీన్, బిజెపి నాయకులు కాలనీవాసులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవిలో ఉన్నా లేకున్నా వార్డు సమస్యలను పరిష్కరిస్తా : మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 18 వ వార్డులో కౌన్సిల్ సభ్యునిగా ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం జరిగేలా కృషి చేస్తానని మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 18 వ వార్డులో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్న కాలనీ ప్రజలకు ఆదివారం మున్సిపల్ సిబ్బందితో కలిసి గల్ఫర్ మెషిన్ తో డ్రైనేజీ మ్యాన్ హోల్ ని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ. వార్డులోని సమస్యలకు ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నానని, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలు తన సమస్యగా భావిస్తానని ఆయన తెలిపారు. కౌన్సిల్ పదవి ముగిసిన వార్డు సమస్యలకు ఎప్పటికప్పుడు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, జిహెచ్ఎంసి సూపర్వైజర్ బి కుమార్, తదితరులు పాల్గొన్నారు.




బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 09): టర్నింగ్ పాయింట్ ఫుడ్ మేళా ప్రారంభించిన మాజీ మేయర్. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ మెయిన్ రోడ్డు టర్నింగ్ పాయింట్ ఫుడ్ మేళ (మా మూవీ మండీ) ను బి ఎం సి స్థానిక మాజీ కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్ రెడ్డి తో కలిసి కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కాలనీ వాసులు ఫుడ్ మేళ యజమాన్యం నయనతార మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలం కబ్జా.... కాలనీవాసులు అడ్డుపడినందుకు దాడి...

**శ్రీ శక్తి కాలనీ లో పార్కు స్థలం కబ్జా గురైందీ..**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 09): ఖాళీ స్థలం కనిపిస్తే ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి వాలిపోతున్న కబ్జారాయిలు. శ్రీ శక్తి కాలనీలో పార్కు స్థలం 355 గజాల ఓపెన్ ప్లేస్ అక్రమంగా కబ్జా కు గురైన కాలనీవాసులు అడ్డుకోవడంతో కబ్జాదారులు దాడికి పాల్గొన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ శక్తి నగర్ కాలనీలో 1979లో ఏర్పాటు చేసిన లేఔట్ లో ఓపెన్ స్పేస్ గా గుర్తించడం జరిగింది. కబ్జారాయిలు ఖాళీ స్థలం కనిపిస్తే ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి రాత్రి రాత్రికే ప్రహరీ గోడ నిర్మించారు. అది తెలుసుకున్న కాలనీవాసులు అదే రాత్రి ప్రహరి గోడను కూల్చివేశారు. శనివారం మధ్యాహ్నం కబ్జారాయిలు అక్రమంగా జే సీ బీ తో మళ్లీ కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న కాలనీ వాసులందరూ మహిళలతో కలిసి అక్కడికి చేరుకున్నారు. కబ్జారాయులను అడ్డుకొని మీర్పేట్ పోలీసులకు సమాచారం అందించారు. మీర్పేట్ పోలీసులు చేరుకొని ఇరువర్గాలను పంపించారు. అక్కడ ఉన్న సీసీ కెమెరాలను కాలనీవాసులు పరిశీలిస్తుండగా దాదాపు మూడు గంటల సమయంలో కబ్జాదారులు కాలనీవాసులపై దుర్భాషలాడుతూ దాడి చేశారు. తమపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. కాలనీ వాసులు పోలీసులను ఆశ్రయించినారు. కబ్జాదారుల నుంచి తమకు రక్షణ కల్పించాలని, సీనియర్ సిటిజన్స్ అని చూడకుండా కర్రలు, రాళ్లతో దాడి చేశారని మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# గ్రామాలే ఈ దేశానికి ముఖ్య ఆధారము

- రైతులు వివిధ వృత్తులలో ఆదాయాన్ని పెంచుకోవాలి
- తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి
- ఆర్ఎస్ఎస్ కర్య కారిణి సభ్యులు భాగయ్య






తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః తాండూరు మండల పరిధిలోని జిన్ గుర్తి లో వెలసిన ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలే ఈ దేశానికి ముఖ్య ఆధారము గ్రామంలోని రైతుల మరియు వివిధ వృత్తుల వారి యొక్క ఆదాయాన్ని పెంచుకునే విధంగా అందరూ కలిసి పనిచేయాలన్నారు . గ్రామం నుంచి పేదరికం దూరం అవ్వాలి అంటే సేంద్రియ వ్యవసాయము గోహాదారిత వ్యవసాయము ప్రతి చోటఆచరించబడాలిఅని పిలుపునిచ్చారు .ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ యొక్క అనుసంధానంతో భవిష్యత్తులో ప్రభుత్వం నుండి సహాయక సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు విద్యార్థులు చేసినటువంటి శారీరక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి గురుకుల విద్యార్థులు చేసినటువంటి యజ్ఞము, ప్రార్థన అదేవిధంగా, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు చేసినటువంటి డ్రామాలు ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు బాగయ్య, హైదరాబాద్ ఐఐటి డైరెక్టర్ బోదరాజు శ్రీనివాసమూర్తి , డైరెక్టర్ నిమ్స్ హైదరాబాద్ డాక్టర్ బీరప్ప ,ప్రొఫెసర్ మల్లారెడ్డి,ప్రభాకర్ రావు, నూజివీడు సీడ్స్ డైరెక్టర్,డాక్టర్ పివి రావు, కాంగ్రెస్ నాయకులు డి సి సి బి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చేర్మెన్ బల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే నాగప్ప, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మే వడ్డే శ్రీనివాస్, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హబీబ్ లాల, రామచంద్రారెడ్డి రాసున్నం మల్ రెడ్డి, కే కే గోపాల్ ఉత్తమ్ చంద్, ప్రవీణ్ గౌడ్ అజ్మత్ అలీ,జెర్నప్ప, హరీశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, చెంగోల్ రాము, జగదీష్, కాంగ్రెస్ పార్టీ తాండూర్ డివిజన్ యూత్ అధ్యక్షులు అనిల్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ మోహన్, ఏకలవ్య సేంద్రియ ఎరువుల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# డా. సలీంకు పురస్కారం




బంట్వారం, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09)ః బంట్వారం మండలం బోపునారం గ్రామానికి చెందిన ప్రజా జానపద గాయకుడు డా సలాఉద్దీన్(సలీం) అబ్దుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకెల్తు ఎన్నో వేలమంది విద్యార్థులకు జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకునే విధంగా ఎన్నో మోటివేషనల్ తరగతుల నిర్వహించి తెలుగు రాష్ట్రాలు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులకు తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేసినందుకు సలీంకి డా.ఏపీజే అబ్దుల్ కలాం అచీవ్మెంట్ పురస్కారనీకి ఎంపిక చేసి బీజేపీ బీజేవైఎమ్ రాష్ట్ర అధ్యక్షులు సామెల్చేతుల మీదుగా పూరిస్కారన్ని అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ యువి రత్నం ధనరాజ్ ఉషారాణి ఈ పురస్కారానికి ఎంపికైనందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదింపజేసిన సీఎం రేవంత్‌కు కృత జ్ఞతలు

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉరుసుపాటి బ్రహ్మయ్య మాదిగ**

ఘట్‌కేసర్, మేజర్న్యూస్(ఫిబ్రవరి, 09): శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదించడం పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉరుసుపాటి బ్రహ్మయ్య మాదిగ హర్షం వ్యక్తం చేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఘట్‌కేసర్‌లోని ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదింపజేసి మాదిగల పట్ల సీఎం ప్రేమను చాటారన్నారు. 30ఏళ్ల పోరాటంలో ఉద్యమ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, అమరులైన కార్యకర్తల కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన కోరారు. ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మీసాల మల్లేష్, డాక్టర్ నంద్రు నరసింహరావు, జి.నరసింహ, అంజనేయులు తదితరులున్నారు.

**అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడి హక్కులు సాధించిన మహనీయుడు**

**డా.బీఆర్.అంబేద్కర్: మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్**

ఘట్‌కేసర్, మేజర్న్యూస్(ఫిబ్రవరి, 09): అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడి హక్కులు సాధించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మీసాల అరుణ్‌కుమార్ నేతృత్వంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి 200వ వారం ఆదివారం నిత్యపూలమాల కార్యక్రమానికి వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డిఐసిసిఐ జాతీయ అధ్యక్షులు నర్రా రవికుమార్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# నూతనుత్తేజం నింపిన ఢిల్లీ విజయం

**–లోకల్‌బాడి గల్లీలో కూడా బీజేపీదే విజయం**

**–బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్న్యూస్(ఫిబ్రవరి 9)ః బీజేపీ కార్యకర్తలో ఢిల్లీ విజయం నూతనుత్తేజం నింపిందని బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తిరుగులేని మెజార్టీ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 26ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరుతుందన్నారు. ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీజేపీ కార్యకర్తల్లో ఆనందం నింపిందన్నారు. ఆప్ ప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు రావడంతో ప్రజలు ప్రభుత్వాని తిరస్కరించారని తెలిపారు. ఢిల్లీతో పాటు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల గల్లీలో బీజేపీ విజయఢంకా మ్రోగిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేస్తుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి పథంలో ఉండాలంటే ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి రాష్ట్రంలోని కిందిస్థాయి పౌరునికి అందుతున్నాయన్నారు. రేవంత్ సర్కార్‌పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు.

## ఢిల్లీ మాదిరిగానే తెలంగాణలోనూ బీజేపీ గెలుపు ఖాయం

**– కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ శేఖర్ ముదిరాజ్**



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09) : ప్రజలు ఢిల్లీలో ఇచ్చిన తీర్పునే తెలంగాణలోనూ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని బీజేపీ సీనియర్ నాయకులు, కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ అన్నారు. ఢిల్లీలో బీజేపీ గెలుపు పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో ఆప్‌తో విసిగిపోయిన ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపారన్నారు. రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌లను నమ్మలేదని అన్నారు. ప్రజలు మోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారనే దానికి ఇదే నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే పునరావృతం కావడం ఖాయమన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీతో సాధ్యమవుతుందని తెలిపారు.

## ఢిల్లీ పీఠంపై బీజేపీ జెండా ఎగరవేయాడం సంతోషంగా ఉంది

★ వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్, ఎస్పీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి పెద్దింటి నవీన్ కుమార్



వికారాబాద్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 09)ః ఢిల్లీ పీఠంపై బీజేపీ జెండా ఎగరవేయాడం సంతోషంగా ఉందని వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్, ఎస్పీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి పెద్దింటి నవీన్ కుమార్ తెలిపారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ రాజధానిలో విజయం సాధించడంతో జాతీయ భావాలు కలిగిన వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అగ్ర రాజ్యంగా వెలుగొందుతుందని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఒక్కొక్కటిగా బీజేపీ ఖాతాలో పడ్డాయన్నారు. దేశంలోని అట్టడుగు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశ్యంతో సబ్ కా సత్ సబ్‌కా వికాస్ అనే నినాదంతో ముందుకు సాగుతుందని వివరించారు. అన్ని మతాల ప్రజలు బీజేపీకి అండగా ఉండటంతో బీజేపీకి మంచి ఆదరణ పొందుతుందన్నారు.

# అనారోగ్యంతో రిటైర్డ్ టీచర్ మృతి

కొడంగల్, ఫిబ్రవరి 9 (మేజర్న్యూస్): కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్, సంఘ సంస్కర్త మొగులయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థుల విద్యావృద్ధితో వారి భవిష్యత్‌కు సలహాలు, సూచనలతోపాటు సంఘ సంస్కర్తగా సేవలు అందించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు ఎరన్‌పల్లి వెంకటయ్య, అశోక్‌కుమార్, పర్సాపూర్ మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్ తదితరులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగులయ్య ఉపాధ్యాయుడిగా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, సామాజిక కార్యకర్తగా మానసిక రోగులు, మతిస్థిమితం లేని వ్యక్తులు, అనాథలు, విద్యార్థులను చేరదీసి ఎంతో మందికి సేవలు అందించారని కొనియాడారు.